నరసింహశేషయ్య కోదండరాము

13449

శ్రీరస్తు.

శ్రీ లక్ష్మీనృసింహాయనమః.

## శ్రీ ఘటికాచల

# నరసింహ శతకము.

## కోదండ[redacted]

## నక్షత్రమాలి[redacted]

---


గ్రంథకర్త:

రావూరి దొరసామిశర్మకవి

తెలుఁగు పండితులు, మిషను పాఠశాల,

చోళలింగపురము.


---


చిత్తూరు విక్టోరియా జూబిలీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినవి.

1940


  [వెల అణాలు 0-3-

శ్రీ కృష్ణ.

శ్రీ ఘటికాచల

# నరసింహశతకము.

(కందములు)

---

గ్రంథకర్త:

కవి చతురాస్య, అష్టావధాని, చతుర్విధ
కవితారచనాధురంధర,

## శ్రీ రాపూరి దొరసామిశర్మ కవి.

చోళలింగపురము.

**1940.**



[వెల 3 అణాలు.

శ్రోణి, సురక్షిత విబుధ
శ్రేణి, యొసంగుతను గవిత - శ్రీ నరసింహా ॥

7. లోకేశ్వరాది సుమనసు
లేకార్యము మొదలువెట్ట - నెవ్వని నెడఁదర
బ్రాకటముగఁ గొలుతురో యా
శ్రీకరు గణనాథుఁ దలఁతు - శ్రీ నరసింహా ॥

8. ప్రవిమలమతిఁ బ్రణుతింతు
న్నవిపంశితచంద్రు, నాది - నారాయణ శా
స్త్రివరేణ్యుని, గవితాగురు,
శివకరముగ నాదుజనకు - శ్రీ నరసింహా ॥

9. శతకంబుల రచియించిన
యతులిత పాండిత్య కౌశ - లాంచితకవితా
యుతమతుల, సత్కవీంద్రుల,
ధృతిమెయినేఁ బ్రస్తుతింతు - శ్రీ నరసింహా ॥

10. ప్రమథగణమాని సుమన
స్సముదయ పవిపాణిచక్రి - సారసగర్భ
ప్రముఖస్తుత పదపద్మగ
రిమయుతహరుఁ బ్రస్తుతింతు - శ్రీ నరసింహా ॥

—: దశావతారములు. :—

11. హరియించినిగమముల సా
గరమందున డాఁగినట్టి - క్రవ్యాదుని సం
హరియించి కమలభవునకు
స్థిరముగఁజేర్చినఝషంబ - శ్రీనరసింహా ॥

12. మం[illegible]గము మథింపఁగ
బృందారక దైత్యచక్ర - మీవాధారా
స్పందముగఁ గమఠమైతివి
బృందారక పాలనకుఁగ - శ్రీ నరసింహా ॥

13. ధరణిహరియించి రత్నా
కరమున డాఁగిన దనూజుఁ-గన కాక్షుని జె
చ్చెరఁద్రుంచి యుద్ధరించిన
స్థిరతరసూకరుఁడవీవు - శ్రీ నరసింహా ॥

14. నినుననిశము నిందించెడు
కనకకశిపు సంహరింప - ఘనుఁడగు ప్రహ్లా
దునిఁబాలింప నవతరిం
చిన నరహరిరూపుఁడీవు - శ్రీ నరసింహా ॥

15 అమరులహితంబుకొఱకై
క్షమనదితికిఁబుట్టిబలి ర - సాతలనాథో
త్తము మూఁడడుగుల యిలగో
రిమహింజేకొనినవటువు - శ్రీ నరసింహా ॥

16. క్రూరులగు హైహయాదిక
భూరమణులనుక్షణింపఁ - బుట్టితి వౌరా
ధారుణిభృగు నన్వయమున
శ్రీరహిరామ సమభిఖ్య - శ్రీనరసింహా ॥

17. జగములకుఁ గంటకులుగా
నెగడిన దశగళముఖాది - నిర్జరరిపులఁ
దెగటార్చిన వాఁడవు వా
సిగరఘుకుల రాముఁడగుచు - శ్రీనరసింహా ॥

18. భూభారము దలఁగింపఁగఁ
ప్రాభవమున యదుకులానఁ - బ్రభవించి మహా
లోభుల, ఖలులను జదిపిన
శ్రీ భాసితకృష్ణుఁడీవు - శ్రీనరసింహా ॥

19. దితినందననికురంబ మ
మితగర్వసమేతులగుచు - మెలఁగఁగవారిన్
ధృతిఁజెఱుప బుద్ధుఁడనఁగా
క్షితితలమునఁ బుట్టినావు - శ్రీనరసింహా ॥

20. కులశాస్త్రంబులరోయుచుఁ
దలఁచినగతి వ్యధ్వమందుఁ - దలఁగని క్రూరా
త్ముల మ్లేచ్ఛులఁబొలియింతువు
చెలువునఁగల్కివయి పుట్టి - శ్రీనరసింహా ॥

—: జన్మాదికము. :—

21. నెట్టననిను దూషించుచు
బెట్టిదుఁడగు కనక కశిపు - విదళింపంగాఁ
బుట్టితి వహోబళంబునఁ
జెట్టలుగాభక్తుమనుప - శ్రీనరసింహా ॥

22. రంగుగఁబ్రహ్లాదుని సమ
భంగుర దయఁజేసిప్రోచి - పదపడిదప్పిన్
మంగళగిరిఁదీర్చుకొనితి
శృంగారప్రతిభ మీఱ - శ్రీనరసింహా ॥

23. సంహారితవైరివి, దళి
తాంహుఁడవయి, చందనాంచ - దభిషేకలస

త్సం[illegible]బునఁబరఁగితి
సింహాహార్యేంద్రముండు - శ్రీనరసింహా ॥
24. మానితవిష్ణ్వవతార వి
తానచతుర్థముగాఁగఁ - దలిరారుచు జ్వా
లానరకేసరివైతివి
శ్రీనగరత్నమున నీవు - శ్రీనరసింహా॥
25. యోగస్వరూపమొప్పఁగ
యోగాసనకలితుఁడగుచు - నురుఘటికాద్రిన్
జాఁగురె! నీవలరారుదు
శ్రీగూర్చుచునర్థితతికి - శ్రీనరసింహా॥
26. ఘటికామాత్రము తపమును
స్ఫుటతరనిశ్చలతఁజేయఁ - బొదలును వాంఛా
పటలము ఘటికాచలమునఁ
జిటిపొటిగాకనవరతము - శ్రీనరసింహా॥
27. మతిమంతుఁడు, గుణవంతుఁడు
ధృతిమంతుఁ, డమితదాంతుఁ, - డమలనితాంతుం,
డతిశాంతుఁడు, హనుమంతుఁడు,
శ్రితకాంతుఁడు త్వద్భృతుండు - శ్రీనరసింహా॥
28. భీముండయి, పంచాననుఁ
డైమహిమఁబినాక ధరుఁడ - వై త్ర్యక్షుఁడవై
కామితకరుండవై, సు
శ్రీమహిమఁబోలు దీవు - శ్రీనరసింహా॥
29. భవదీయమహత్త్వవిధా
ప్రవిమలవిశ్వంభరావి - రాజక్షేత్రా

ఘవిభాసమూర్త ఘటికా
ద్రివతంసన మేతుఁడీవు - శ్రీనరసింహా॥

30. రోచిష్ణుత్వంబగు ఘటి
కాచలమున నీవు హనుమఁ - డలరారుటచే
నా-చోళలింగపురికిని
శ్రీచెలఁగెను మిగులఁగాదె - శ్రీనరసింహా॥

—: అవతార మహాత్వములు :—

31. కనకాక్షు, హయగ్రీవునిఁ,
గనకకశిపు, సోమకాఖ్యుఁ - గంసుని, శిశుపా
లుని, రావణు, హైహయు నొం
చినవాఁడవునీవుగాదె - శ్రీనరసింహా ॥

32. కౌరవ ధూర్తసమూహము
క్రూరసురద్వేషచయము - గూలువిధముగా।
ధీర జరాసుతునితరుల
చేరణమునఁజేసినావు - శ్రీనరసింహా ॥

33. అపహృతనిగమచతుష్కము
వ్యపదేశతనీవుగొంచు - వచ్చితి, సురలకా।
విపులప్రేమనుసుధనిడి
కృప నమరులఁజేసినావు - శ్రీనరసింహా ॥

34. తుందుడుకు మీఱు దనుజుల
సందోహము బాధఁబాపి - జగతిని సర్వం।
బందుఁగలఁడీశుఁడని వా
సిందెలుపుచ నేలినావు - శ్రీనరసింహా ॥

35. బలిచక్రవర్తి, బాణుని,
బలభేదిని, వైనతేయు, - భార్గవరాముఁ ।
దొలఁగించితి వృద్ధమతిఁ
జెలఁగినవారలనుగాదె - శ్రీనరసింహా ॥

36. ధరణీ చక్రప్రక్రమ
పరిపాలనవిధము, సాధు - వర్తన, ధర్మా
చరణము, సీతిసదధ్వము
సిరిచెలఁగం దెలిపితీవ - శ్రీనరసింహా ॥

37. గీతాశాస్త్రము విజయున
కాతతముగ బోధసేసి - యామ్నాయాంత
వ్రాతసుసారము చెల్పితి
స్ఫీతార్థసమంచితముగ - శ్రీనరసింహా ॥

38. భూసురసుతు బ్రతికించితి
భాసురకృపమునిచితివిది - వౌకశ్శ్రేణీ
మాసరభక్తుల బ్రోచితి
శ్రీసరసిజలోచనేశ - శ్రీనరసింహా ॥

39 దనుజులఁ బ్రహ్లాదవిభీ
షణుల, హనుమదాదివిపిన - చరముల, శబరీ
వనితను, దాసీజుల, వా
సిని మనిచితి పుఱికగొనక - శ్రీనరసింహా ॥

40. రాక్షసులఁ ద్రుంచివారికి
మోక్షము గూర్చితి, వహల్య - మొగి శాపముపో
రక్షించితి, దుర్మార్గుల
శిక్షించితి వుచితరీతి - శ్రీనరసింహా ॥

—: ఘటికాచల విషయము :—

41. విమలులగువాలఖిల్యులు
సముదంచిత భక్తియుతులు - సంసేవింపన్ ।
దమివారి కచలభక్తిగ
రిమనొసఁగిన వాఁడవీవు - శ్రీనరసింహా ॥

42. దనుజుత్వ మెడలె సువ్రతుఁ
డనువాతఁడు నీదుకరుణ - నల యూర్వశి కే
శనిచయవిగళితఘటికా
ద్రినమ తీర్థ జలమహిమ - శ్రీనరసింహా ॥

43. సోమవ్రతుండు దాఁదొలి
బాముసవైశ్యుఁడయి నిన్నుఁ - బ్రణుతింపఁగఁద
త్కామిత సుతత్రితయమును
సేమంబుగనొసఁగినావు - శ్రీనరసింహా ॥

44. వారప్రమదలఁగూడి య
నారతముపతాపపీడ - నలగియును భవ
త్కారుణ్యంబున మెఱసెను
శ్రీరహినుగ్రతపుఁడరయ - శ్రీనరసింహా ॥

45. శ్లాఘాపాత్రుండు, కృతా
మోఘతపుఁడు కౌశికుండు - భూసుతను శో
భాఘనతఁగాంచెఁ ద్వత్కృప
శ్రీఘటికాచలమునందు - శ్రీనరసింహా ॥

46. వరవామదేవమునికిఁ
గరుణాసారంబువలనఁ - గాంక్షితముల వా

విరినోసఁగి ప్రోవ ఘటికా
ద్రిరహించినవాఁడవయ్యె - శ్రీనరసింహా ॥

47. శతధర్మ భూసురుఁడు వ
ర్జితకర్ముండై గతింపఁ - జేయఁగనిటఁద
త్సుతుఁడు పితృక్రియలఁగృపాం
చితత సుగతి నొసఁగలేదె - శ్రీనరసింహా ॥

48. వైదికవృత్తినివిడిచిన
మాదచరితు ధర్మవ్రతుని - మహిమయొలర్పన్
భూదేవఘ్నుఁ బురందరు
శ్రీదగనేలితివిగాదె - శ్రీనరసింహా ॥

49. అలయింద్రద్యుమ్నమహీ
వలయేంద్రునకధికభక్తి - భాసురమతికిన్
గలిగించితి విప్రత్వముఁ
జెలఁగఁగ మోక్షంబునవల - శ్రీనరసింహా ॥

50. దేవతలెల్లరుభవదీ
యావాసంబునకు వచ్చి - యఘమోచితులై
భావితపూర్వద్యుతితతి
చే వఱలినవారుగారె - శ్రీనరసింహా ॥

—: నరసింహ మహాత్వము :—

51. నీనామము భక్తఘ
నూనకలుష తిమిరవిదళ - నోరుబ్రధ్నం
బానందప్రదధామము
శ్రీనిలయముగాఁ దలిర్చు - శ్రీ నరసింహా ॥

52. తావకమంత్రము సతతము
భావించి జపించుమాన - వస్తోమమువాం
ఛావాప్తితోడ సౌఖ్య
శ్రీవొందఁ గలారుగార - శ్రీనరసింహా ।

53. అతులిత సంతోషప్రద
మతిమాత్రంబైన యుష్మ - దతిమధురంబౌ ।
కతల వినినఁదెలిపిననం
చితుఁడగు మానవుఁడు జగతి - శ్రీనరసింహా ॥

54. నరసింహాష్టోత్తరశత
వరనామావళులచేత - వదలనిభక్తిఁ
గరమర్చించు నరుఁడుచె
చ్చెరఁగాంచు ముముక్షుపదవి - శ్రీనరసింహా ॥

55. కీర్తన, యర్చన, దా
స్యము, నాత్మనివేదనంబు, - శ్రవణము, స్మృతి, స
ఖ్యము, సేవ, వందనమ్ము గ
రిమత్వ నీభక్తికిఁ బథంబు - శ్రీనరసింహా ॥

56. విపులార్థ భావములతో
నిపుణత నీచరితనేని - నీవర్ణనమే
నుపశోభ రచించిన నీ
కృపఁదత్కవి యశముగాంచు - శ్రీనరసింహా ॥

57. నినువర్ణింపని కవియును
నినుఁదలఁపని యట్టిసన్ము - నిప్రవరుండున్ ।
నినుఁగొల్వనిభక్తుఁడు దలఁ
చినఁగవిమునిభక్తులెట్లు - శ్రీనరసింహా ॥

58. నిగమములు, పురాణంబులు
దగనితిహాసములు, కావ్య - తతులును నీఁ వె
ల్వఁగ, నాస్తికుఁడెంతయు వా
సిగ నాకముఁ బొందఁగలఁడె - శ్రీనరసింహా ॥

59. నిరతము హృది నీరూపము
స్మరియించుచుఁ దనదు జనకు - మాట వినక సం
చరియించిన ప్రహ్లాదుఁడు
స్థిరయశుఁడై ప్రజ్వరిల్లె - శ్రీనరసింహా ॥

60. కలుషంబులు కష్టంబులు
దళనంబొనరించి పుణ్య - తతసౌఖ్యంబుల్ ।
గలిగించెడి నీపైఁగృతిఁ
జెలఁగించెను వాఁడు సుకృతి - శ్రీనరసింహా ॥

—: ఘటికాచల మహాత్వము :—

61 ఘనదుష్టశాకినీ ఢా
కిని గ్రహములు భూతములును - గిమ్మనకుండన్
నినుదరిసించిన వారిని
జెనకక చయ్యనను వదలు - శ్రీనరసింహా ॥

62. దుష్ట సమూహప్రేషిత
కష్టప్రదశూన్యముఖవి - కారార్తులు సం
పుష్టమతిన్నినుఁగనిన వి
శిష్టసుఖము వడయుచుంద్రు - శ్రీనరసింహా ॥

63. నానావిధోపతాపా
నూనవ్యాకులిత మాన - వౌఘంబు హనూ

మానుని, నిన్నుంగాంచుట
చే నీరోగులగుచుంద్రు - శ్రీనరసింహా ॥

64\. మతిచంచలతాపీడితు
లతులాధి వ్యాధికలితు - లతిదుఃఖసమ
న్వితులు సుఖింతురు భవదా
శ్రితులయి, యఘరహితులగుచు - శ్రీనరసింహా ॥

65\. అగణిత ఫణితి 'నపుత్ర
స్యగతిర్నాస్తి' యనువచన - సరణిని జనముల్ ।
దగనిను సేవించుచు వా
సిగ సంతతిఁబడయుచుంద్రు - శ్రీనరసింహా ॥

66\. యోగానారత భావులు,
రాగద్వేషాది కుమత - రహితులు, భక్తుల్
నీగరిఁగని ప్రాప్తేష్ట
శ్రీగరిమను బరిఢవింత్రు - శ్రీనరసింహా ॥

67\. నీవును, నీసాయంబుగఁ
బావని కలిగింత్రు సకల - భక్తులకు నభీ
ష్టావాప్తిఁ జతుర్భుజులయి
సేవిత పురుషార్థములను - శ్రీనరసింహా ॥

68\. కలియుగమున జనములయా
ర్తులఁదోలఁగింపంగ వచ్చి - రూఢిని ఘటికా
చలమునఁ బావని నీవును
వెలఁగిన భగవంతులయ్య - శ్రీనరసింహా ॥

69\. సురుచిర సుఖముల, సంప
ద్గరిమము, విద్యాప్రసక్తిఁ, - గవితారచనా

పరమప్రతిభనొసంగుము
సిరిగలిగిన నీవుమాకు - శ్రీనరసింహా ॥

70. అష్టైశ్వర్య ప్రముఁడవు
శిష్టకదంబునకెపుడు - స్థితమునుఁడవై ।
పుష్టానుకంపమెయిని, బ్ర
కృష్టత మమ్మేలుమయ్య - శ్రీనరసింహా ॥

—: భగవద్గరిమము :—

71. వేదంబులు నీవాక్కులు
మోదంబులు గలుగునిన్నుఁ - బూజింపఁగఁ బ్ర
హ్లాదంబులు నీరూపము
శ్రీదంబులు నీదుచరిత - శ్రీనరసింహా ॥

72. పావనము, దీనజననిక
రావనము, భయంకరావి - లాఘవ్రజసం
ధావనము, విధిమారాదిక
సేవనముగదా త్వదాఖ్య - శ్రీనరసింహా ॥

73. శ్రీకరములు, సద్గుణర
త్నాకరములు, పరమధర్మ - తవిదారణశో
భాకరములు, సంతతల
క్ష్మీకరములు నీదుచరిత శ్రీనరసింహా ॥

74. పాత్రంబులు, గణుతింపఁబ
వి్త్రంబులు, నీదుమహిమ - విధములు, నవచా
రిత్రంబులు, పరికించినఁ
జిత్రంబులుగాదె సుమ్మి - శ్రీనరసింహా ॥

75. భవ్యంబులు భక్తులకును
శ్రావ్యంబులు సకలమనుజ సంచయమునకున్
దివ్యంబులు పామరులకు
సేవ్యంబులు నీదుగాథ - శ్రీనరసింహా ।

76. భద్రంబులు నరులకు సం
రౌద్రంబులు సతత దుష్ట - రాజికి విదళ
చ్ఛిద్రంబులు మునులకుని
ద్రిద్రంబులు నీదుపేర్లు - శ్రీనరసింహా ॥

77. తత్త్వంబులు భవదీయము
హాత్వంబులు, సకల విష్ట - పావళ్యంచ
త్సత్వంబులు, కల్యాణవ
సిత్వంబులు నిక్కువముగ - శ్రీనరసింహా ॥

78. క్షేమంబులు, భవదీదిడిత
ధామంబులు, భావుక ప్రధామంబులు, స
త్స్నేమంబులు, విమలవిభా
స్తేమంబులు మందలింప - శ్రీనరసింహా ॥

79. శరణంబులు, పరమశివం
కరణంబులు, కాంతిమత్వ కరణంబులు, సి
చరణంబులు, హాతసురవై
రిరణంబులు, ద్విడిభసింహ - శ్రీనరసింహా ॥

80. దీపంబులు, పర్యపహాత
లేపంబులు, నీప్రతాప - లీలలు విమతా
క్షేపంబులు, కాపథవి
క్షేపంబులుగావె యరయ - శ్రీనరసింహా ॥

—: చిత్రకవిత్వము :—

(- ద్వ్యక్షరి )

81. నినునెమ్మనమున నేమును
మననము మానసమునీన - మానన! నేమ
మ్మున నోమును మము నిమ్మన
నృన నూనైననసమాన - శ్రీనరసింహా ॥

ద్విపాదయమకము.

82. హరి హరి హరి హరి వరసురు
చిర విక్రమ బలయశములఁ గెలఁగుదువుగదే
హరి హరి హరి హరి వరసురు
చిర విక్రమబలయశముల - శ్రీనరసింహా ॥

పంచపుష్ప మాలికా బంధము.

83. నగా పరాత్పరా గా
ధరా సారామరాళి - విమలమహిమ వి
స్తారాకరా వరాఢ్యా
శ్రీరామారామ రాగ - శ్రీనరసింహా ॥

గోమూత్రికా బంధము.

84. హరిహయమిత్ర సురావన
చిరకీర్తి మునీశపాల - శ్రీకరరంహా ।

---

82 - పద్యము - హరి క్రమము క్రమముగా.
సురుచిర - విక్రమ - బల - యశము
ఇంద్ర - అగ్ని - వాయు - చంద్ర
విష్ణు - సూర్య - సింహ ఆదిశేష (హరివర)

75. భవ్యంబులు భక్తులకును
శ్రావ్యంబులు సకలమనుజ సంచయమునకున్
దివ్యంబులు పామరులకు
సేవ్యంబులు నీదుగాథ - శ్రీనరసింహా ॥

76! భద్రంబులు నరులకు సం
రౌద్రంబులు సతత దుష్ట - రాజికి విదళ
చ్ఛిద్రంబులు మునులకుని
ర్ణిద్రంబులు నీదు పేర్లు - శ్రీనరసింహా ॥

77. తత్త్వంబులు భవదీయము
హత్వంబులు, సకల విష్ట - పావళ్యంచ
త్సత్వంబులు, కల్యాణవ
సిత్వంబులు నిక్కువముగ - శ్రీనరసింహా ॥

78. క్షేమంబులు, భవదీదిడిత
ధామంబులు, భావుక ప్రధామంబులు, స
త్స్త్రేమంబులు, విమలవిభా
స్థేమంబులు మందలింప - శ్రీనరసింహా ॥

79. శరణంబులు, పరమశివం
కరణంబులు, కాంతిమత్వ కరణంబులు, నీ
చరణంబులు, హతసురవై
రిరణంబులు, ద్విడిభసింహ - శ్రీనరసింహా ॥

80. దీపంబులు, పర్యపహత
శేపంబులు, స్వీపతాప - లీలలు విమతా
క్షేపంబులు, కాపథవి
క్షేపంబులుగావె యరయ - శ్రీనరసింహా ॥

—: చి త్ర క వి త్వ ము :—

(- ద్వ్యక్షరి )

81. నినునెమ్మనమున నేమును
మననము మానమమునీన - మానన! నేమ
మ్మున నోముము మము నిమ్మున
నృన నూనైనననమాన - శ్రీనరసింహా ॥

ద్విపాదయమకము.

82. హరి హరి హరి హరి వరసురు
చిర విక్రమ బలయశములఁ జెలఁగుదువుగదే
హరి హరి హరి హరి వరసురు
చిర విక్రమబలయశముల - శ్రీనరసింహా ॥

పంచపుష్ప మాలికా బంధము.

83. నగా పరాత్పరా గం
భీరా సారామరాళి - విమలమహిమ వి
స్తారాకరా వరాఘా
శ్రీరామారామ రాగ - శ్రీనరసింహా ॥

గోమూత్రికా బంధము.

84. హరిహయమిత్ర సురావన
చిరకీర్తి మునీశపాల - శ్రీకరరంహా ।

82 - పద్యము - హరి కర్థము క్రమముగా.
సురుచిర - విక్రమ - బల - యశము
ఇంద్ర - అగ్ని - వాయు - చంద్ర
విష్ణు - సూర్య - సింహ ఆదిశేష (హరివర)

హారినయ పాత్ర వరాయన
చిరకీర్తి వినీతపాల - శ్రీనరసింహా ॥

చతుర్విధ కందము.

85. వరపా! సురుచిరసంయుత!
కరుణాభరణాఽనవరత! - కవిజనపాలా!
వరదా! కరిపరిరక్షక!
చెరచెరసిరిమాకునిడుము - శ్రీనరసింహా ॥

వినయ శశివదనా గర్భకందము.

86. (దితిసుత । హరణా)ంచితగుణ
(శ్రితజన । భరణా) నవరత - రేఖాకలనా ।
(ధృతనుత । కరుణా) నందిత
(క్షితిధర । శరణా)ం మేశ - శ్రీనరసింహా ॥

చతుర్థపాద గోపనము

87. శ్రీకా కవిరక్షా స
త్యాకర లాలీ పరావ - రా రణదక్షా।
శ్రీకనగర గ్రసితాంహా
? శ్రీకర సకలాప వరద - శ్రీనరసింహా ॥

షడ్గోపురద్వార బంధము.

88. శ్రీశ ఘనధీపటిష్ఠపరి
కాశ వికాసాం చితాత్మ - ఘటికాద్రీశా
నాశితరిపుదనుజేశ్వర
శ్రీశాశ్వత కలితచతుర - శ్రీనరసింహా ॥

---

? (చతుర్థపాదము).

అంతానుప్రాసము.

89. పృథివీదైవతసింహా !
పృథుకీనాశేభనిచయ - విదళనరసింహా !
ప్రథితప్రతాపసింహా !
పృథులధుతాంహో విరంహా - శ్రీనరసింహా ॥

కవినామ చిత్రము:

90. వీరలదార ! రక్షితాశ్రిత
భరణా ! సాదరమనోజ్ఞ - భాసుర ! మిహిర !
స్ఫురితప్రతాప ! కటుసురు
చిరమహిమా ! వినతులయ్య - శ్రీనరసింహా ॥

—: కర్తృవిషయము :—

91. మిత్రమణి భూషణంబను
చిత్రశతక మొకటినేర - చించి యవల స
త్పాత్రంబుగ ఘటికాద్రి
క్షేత్రమహిమ సల్పినాఁడ - శ్రీనరసింహా ॥
92. తారక మాలలఁగొన్నిటి
శ్రీరాఘవ కృష్ణమహిమ - రీతులఁగైకొం
చేరచియించితిఁ గొమరుగ
శ్రీరమణీ హృదయచోర - శ్రీనరసింహా ॥
93. శ్రీరామోదంతము సీ
తారమణీ పరిణయంబు - దగఁదెనుఁగంధ్ర
భారత సంగ్రహ కావ్యము
శ్రీరాజిలఁ గూర్చినాఁడ - శ్రీనరసింహా ॥

94 శ్రీకృష్ణ చరిత్రంబును
జోకనలంకార శాస్త్ర - శోభఁదలిర్పన్ ।
ప్రాకటముగ నుత్తరుకథ
శ్రీకర! రచియించినాఁడ - శ్రీనరసింహా ॥

95. వరశూర రాజసింహుల
చరిత యథార్థంబుగాఁగ - ఛందస్సారం
బరుసౌలభ్యంబుగఁ బ్రరు
చిరఫక్కికఁజేసినాఁడ - శ్రీనరసింహా ॥

96. శ్రీఘటికాద్రి మహత్వము
శ్లాఘాపాత్రముగఁగావ్య - సరణిసలిపియున్ ।
వేఘటియించితి శతకము
శ్రీఘనతను నీకు పేర - శ్రీనరసింహా ॥

97. కలివేళ నొప్పురీతులఁ
దెలుపుమ నీతులను గఱపి - తొని మునుదాసన్ ।
విలసద్భక్తిని దీనన్
జెలఁగఁగ విరచించినాఁడ - శ్రీనరసింహా ॥

98. ఆ చంద్రార్కంబుగ ఘటి
కాచల నరసింహశతక - మననియ్యది స
ద్రోచిష్ణుతఁగవి వినుత
శ్రీచతురతఁ జెలఁగుఁగాత - శ్రీనరసింహా ॥

99. సలిపిన పాత్రంబులకున్
గలిగింపుము కీర్తి సకల - కవి వినుతముగా ।
నలఘుధనంబును, సుఖమును
జెలఁగఁగనన్నేలు మయ్య - శ్రీనరసింహా ॥

100. సకలజ్ఞుండవు శ్రీకా
రకుఁడవు, సుకవిచతురాస్య - రావూర్ దొరసా
మికవివ రేణ్యు నిదగుకో
రికఁగూర్చుట కష్టమటవె - శ్రీనరసింహా ॥

101. వరకవిచతు రాస్యుఁడు భా
స్వరరావూరి దొరసామి - శర్మకవి రచిం
చెరమణనష్టనధానుఁడు
స్థిరకవనచతుష్క వేత్త - శ్రీనరసింహా ॥

102. ధరశాలివాహశక మం
బరబుతు గజచంద్రసమల - బహుధాన్యసహాం
తరశుక్ల పంచమీతిథిఁ
జిరకీర్తిత ముగిసెనిద్ది - శ్రీనరసింహా ॥

—: గోమూత్రికా బంధము :—

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హా | హా | మి | సు | వ | చి | కీ | ము | శ | ల | క | రం |
| రి | య | త్ర | రా | న | ర | ర్తి | సీ | పా | శ్రీ | ర | హా |
| హా | న | పా | వ | య | చి | కీ | వి | త | ల | న | సిం |

—: పుష్పమాలికా బంధము :—

[ప] [సా] [ల]
[ధీ] [రా] [గం] — [ధీ] [రా] [శి] — [వి] [మ] [వి]
[త్వ] [మ] [హి]

[క] [మా]
[స్తా] [రా] [హ్య] — [శ్రీ] [రా] [గ]
[న] [మ]

శ్రీ న ర సిం హా

—: ష డ్గో పు ర ద్వా ర బం ధ ము :—

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | శ్రీ | | | | | |
| | | | | శ | ఘ | న | | | | |
| | | | ధీ | ష | టి | ష్ఠ | ప్ర | | | |
| | | కా | శ | పి | శా | సాం | చి | తా | | |
| | త్మ | ఘ | టి | కా | ద్రీ | శా | నా | శి | త | |
| రి | పు | ద | ను | జే | శ్వ | ర | శ్రీ | శా | శ్వ | త |
| క | లి | త | చ | తు | ర | శ్రీ | న | ర | సిం | హా |

# కోదండరామ

## నక్షత్రమాలిక.

---

గ్రంథకర్త:


కవి చతురాస్య, అష్టావధాని, చతుర్విధ

కవితారచనాధురంధర,

శ్రీ రావూరి దొరసామిశర్మ కవి

చోళలింగపురము.



1940.

# విజ్ఞప్తి.

సుధీమణులారా!

చోళలింగపురమునకు సంబంధించిన శ్రీ ఘటికాచల క్షేత్రమున శ్రీమదమృతవల్లీ లక్ష్మీ నృసింహస్వామియు, నాంజ నేయస్వామియుఁ గల రెండు కొండలు గలవు. ఆంజనేయు లున్న చిన్న కొండయందుఁ గోదండరామస్వామి యలరారు చున్నవాఁడు. అతని నుద్దేశించి, యతని కంకితముగా రచింపఁ బడినదీ నక్షత్రమాల. ఇందు రామాయణమందలి వృత్తాంత ములఁ గ్రోడీకరించి వివిధాంశములతో వర్ణింపఁబడిన పద్య ములు గలవు. ఇతఃపూర్వ మెవ్వరు ఘటికాద్రి రామచంద్రుం గూర్చి వ్రాయఁదలపెట్టకుంటయే నాయీరచనకుఁగారణము. ఇందలి విషయముల నెఱింగి సంతసింపఁ బాఠకులఁ గోరు చున్నాఁడను.

ఇట్లు రచయిత.

శ్రీరస్తు.

శ్రీ గోపాల పరబ్రహ్మణేనమః.

# కోదండరామ నక్షత్రమాలిక

శ్రీమీఱు జానకి - వామభాగంబున
సౌమిత్రి వలపల - జాలువాఱ।
భరతశత్రుఘ్నులు - భయపార్శ్వములఁగొల్వ
వైరించి ప్రీతి దీ - వనలిడంగ।
భానుపుత్త్రాంగద - పౌలస్త్యులెసలారఁ
బావని ముందటఁ - బదములొత్త।
సనకాదియోగులు - సన్నుతిసేయంగ
జనకాది భూపులు - సంతసిల్ల।
తే గీ॥ లోకపాలన జరపున - స్తోకవిభవ।
ననుమహాహర్షమొనరఁగ - మనుపుమయ్య।
యవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౧.

సీ॥ ఎలప్రాయమున నేను - దొలుదొల్తఁగవినొచు
శతకంబులొకరెండు - సలిపినాఁడ।
భక్తిభావంబున - భగవన్మహిమలున్న
క్షేత్రమాహాత్మ్యంబు - సెప్పినాఁడఁ।
బండిత కవివరుల్ - ప్రస్తుతింజేయు ప్ర
బంధరాజంబుల - వ్రాసినాఁడ॥

నవధాన మొనరించి - యాశుగర్భవిచిత్ర
బంధరీతులఁగానఁ - బలిచినాఁడఁ।
తే॥ గీ॥ జిత్రముగఁ జాటులెన్నొర - చించినాఁడఁ।
దారకామాల నీకియ్యఁ - దలఁచినాఁడ।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౨.
సీ॥ భవదీయ మహిమలం - బ్రాచేతసాదులు
రామాయణాఖ్యలఁ - వ్రాసినారు.
వానినెల్ల గ్రహించి - వర్ణింపఁజాలమి
సంగ్రహించితిఁ గొంత - సరళముగను
జిన్నపొత్తంబుగఁ జెప్పంగఁబూనితి
శివకరంబుగ దీనిఁ - జిత్తగింపు।
నీతత్వమెఱుఁగంగ - నేనెంతవాఁడను
సర్వజ్ఞునకు నేన - సాధ్యమనఁగ।
తే॥ గీ॥ కామితార్థంబు లొసఁగెడు - కల్పకంబు।
పావనము నీదునామంబు - భక్తతతికి।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ 3
సీ॥ గాధిజువెంబడిఁ - గాంతారముల కేగి
ఛాత్రధర్మంబున - జరగినావు।
పితృవాక్యపాలన - పెంపొందఁగావించి
పుత్రధర్మంబునఁ - బొదలినావు।
వనచర గుహులతో - వాసిగణింపక
మిత్రధర్మంబున - మెలఁగినావు।

శరణాగతుండైన - శాత్రవానుజుఁగాచి
క్షత్త్రియధర్మంబున - సాగినావు ।
తే॥ గీ॥ జగతిలోపల రామరా - జ్యంబనంగ ।
ప్రజలరక్షించికీర్తిచేఁ - ప్రబలినావు ।
అవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ కో ! - దండరామ ॥ ౪.

సీ॥ పితృవాక్యపాలన - వెలయఁజల్పుట నీకు
వ్రతమని భరతుతోఁ - బలికినావు ।
అఖిలభూతంబుల - కభయంబిడుట నీకు
వ్రతమని మునులతోఁ - బలికినావు ।
శరణాగతుండైన - యరినిగాచుట నీకు
వ్రతమని కపులతోఁ - బలికినావు ।
అని నిరాయుధు జడుఁ - దునుమకుండుట నీకు
వ్రతమని రిపునితోఁ - బలికినావు ।
తే॥ గీ॥ నియమవంతుం డెవండన - నీవగాక ।
యొరుఁడుగల్గునె భువిలోన - నరసిచూడ ।
నవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ
తరణివంశాబ్ధిసోమ కో ! - దండరామ ॥ ౫.

సీ॥ దశకంఠుబాధలఁ - దాళంగలేక త్రి
దశులఁబ్రోవుమటంచు - ధాతవేడ ।
వాసర వీరులై - వసుధఁబుట్టంగ గీ
ర్వాణుల కానతి - రాణనొసఁగి ।
దశరథసూనుఁడై - ధారుణింజన్మించి
తాటకాదుల బాల్య - దశనద్రుంచి ।

ఖరదూషణాదుల - ఖండించి రావణా
సురుని వానికులంబు - స్రుక్కఁజేసి ।
తే॥ గీ॥ యొనయుటలు సూడ దుష్టశి - క్షణముకొఱకు ।
నవతరించితివని తోఁచు - నంబుజాక్ష ।
యవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ !
తరణివంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥
సీ॥ గాధినందనునియా - గంబు రక్షించుట
గౌతమసతిఁబ్రోచి - ఖ్యాతిగనుట ।
దండకాటవిలోని - తపసులంగాచుట
శబరికిఁబ్రీతి మో - క్షంబొసఁగుట ।
కీశాధినాథు సు - గ్రీవుని మనుచుట
చవి విభీషణునకు - శరణమిడుట ।
వరమునీంద్రులకుఁద - త్త్వంబులందెలుపుట
తనరూపు హనుమకుఁ - గనఁబఱచుట।
తే॥ గీ॥ యరయసాధుపరిత్రాణ - మనుచుఁదోఁచు ।
ధరణి భవదవతారంబు - కరుణనిధికి ।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ ॥
సీ॥ బ్రహ్మణ్యుఁడును సూక - రంబు నారదుఁడును
నరుఁడు నారాయణుం - డరయనీవె ।
కపిలాహ్వయమహర్షి - విపులాత్రిసూనుండు ।
యజ్ఞుం,డురుక్రముం - డరయనీవె ।
పృథుసార్వభౌముండు - పృథురోమమును, గచ్ఛ
పావతారంబును - నరయనీవె ।

భూరిధన్వంతరి - మోహిని, నారసిం
హాఖ్యుండు, వామనుం - డరయనీవె।
తే॥ గీ॥ భార్గవ, వ్యాస, రఘురామ, - బల, మురారి,
బుద్ధకల్క్యాదులైన రూ - పులునునీవె।
యవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౮.

సీ॥ సౌభ్రాత్ర సౌశీల్య - సౌజన్య సహితుఁడై
లలిమీఱితినావు బా - ల్యంబునందు।
గురుకులవాసివై - కొమరొప్పవిద్యల
నేరిచినావు కౌ - మారమందు।
దుష్టశిక్షణచేత - శిష్టరక్షణఁజేసి
వర్తించినావు యౌ - వనమునందు।
రామరాజ్యమనంగ - భూమిఁబాలించి ధ
ర్మము నిల్పినావు వా - ర్ధక్యమందు।
తే॥ గీ॥ బాల్యకౌమార యౌవన - వార్ధకముల
జరపినాఁడవు మిక్కిలి - సన్నుతముగ।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౯.

సీ॥ ధర్మార్థకామముల్ - దారొంద మర్త్యులు
తారకమంత్రంబు - గోరుచుంద్రు!
భక్తివైరాగ్యముల్ - ప్రాపింప భక్తులు
తారకమంత్రంబు - గోరుచుంద్రు।
జ్ఞానవైశేష్యంబు - గాంచంగ జ్ఞానులు
తారకమంత్రంబు - గోరుచుంద్రు।

ధ్యానసమాధిలోఁ - దనరంగ మానులు
తారకమంత్రంబు - గోరుచుంద్రు।

తే॥ గీ॥ భుక్తిముక్తుల నిహపరం - బులను నరులు
గోనఁగఁ దారకమంత్రంబు - గోరుచుంద్రు।
అవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥

సీ॥ వనచారియైన యా - వాల్మీకి మౌనియై
చెలఁగెను నీనామ - చింతనమున।
వనచరుండైన యా - హనుమ సద్భక్తుఁడై
చెలఁగెను నీనామ - చింతనమున।
వనధిజవిషముచే - తను జాక ధూర్జటి
చెలఁగెను నీనామ - చింతనమున।
వనజాసనాదిగీ - ర్వాణాళి వంద్యమై
చెలఁగెను నీనామ - చింతనమునఁ

తే॥ గీ॥ జెలఁగెఁజెలఁగుచున్నది - చెలఁగఁగలదు।
క్షితి సుఖంబుగ నీనామ - చింతనమున।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥

సీ॥ కమలాసనాదిక - సుమనస్సులర్థింప
దశరథసుతుఁడవై - ధరజనించి
తాటకాసురఁజంపి - తపసియజ్ఞముగాచి
లీలతో జానకిం - గేలువట్టి
తంద్రియానతిఁదలఁ - దాల్చి కానకునేగి
దనుజులంబరిమార్చి - మునులఁబ్రోచి

వానరవిభు నేలి - వనధి సేతువు గట్టి
రావణాదుల సంగ - రమున ద్రుంచి
తే॥ గీ॥ సీతఁ గైకొని యంత సా - కేతపురినిఁ
జేరి పట్టాభిరాముఁడై - చెలఁగినావు।
అవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ కో - దండరామ॥ ౧౨.
సీ॥ వర్ణాశ్రమాచార - వర్గంబు లేకున్న
ముక్తినిచ్చును నీదు - భక్తియొకఁడె
స్నానసంధ్యాద్యను - ష్ఠానంబు లేకున్న
ముక్తినిచ్చును నీకు - భక్తియొకఁడె
చాంద్రాయణవ్రతా - చరణంబు లేకున్న
ముక్తినిచ్చును నీదు - భక్తియొకఁడె
దానధర్మాదివి - ధానంబు లేకున్న
ముక్తినిచ్చును నీకు - భక్తియొకఁడె
తే॥ గీ॥ వేదవేదాంత విద్యలు - వెలయకున్న
ముక్తినిచ్చును నీపాద - భక్తియొకఁడె
యవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౧౩.
సీ॥ వేదవిధానంపు - విహితకర్మము లేల
పావనంబగు భవ - ద్భక్తిగలుగ।
తీర్థాటనములకై - తిమ్మరఁగా నేల
పావనంబగు భవ - ద్భక్తిగలుగ।
గోబ్రాహ్మణుల సేవఁ - గోరి చేయఁగ నేల
పావనంబగు భవ - ద్భక్తిగలుగ।

నష్టాంగయోగంబు - లభ్యసింపఁగ నేల
పావనంబగు భవద్భ_క్తిగలుగ।
తే॥ గీ॥ నిర్వికల్ప సమాధిలో - నెగడ నేల
పావనంబగు త్వత్పాద - భ_క్తిగలుగ।
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౧౪.

సీ॥ గురుకులవాసంబు - గోరి విద్యలనేర్చు
బ్రహ్మచర్యాశ్రమ - శ్రమము దేల।
ధర్మంబులంబూని - తగ సంస్మరింబడు
ప్రథిత గృహస్థాశ్రమ - శ్రమము దేల।
తపము నిశ్చలవృ_త్తి - తను మహింజేయు న
రణ్యవాసాశ్రమ - శ్రమము దేల।
సకలభోగైకత్ర - సంగతి న్విడనాడు
సన్యాస కాశ్రమ - శ్రమము దేల।
తే॥ గీ॥ మానవుల కెల్ల నీపద - ధ్యానమున్న
సులభసాధ్యంబు సర్వంబు - శుభచరిత్ర
యవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధిసోమ! కో - దండరామ॥ ౧౫.

సీ॥ నీచరిత్రం బను - నిగమంబుపఠియించి
వాగ్వృషభత్వంబు - పడయుచుంద్రు।
నీచరిత్రంబను - నిగమంబు పఠియించి
వసుధాపతిత్వంబు - పడయుచుంద్రు।
నీచరిత్రంబను - నిగమంబుపఠియించి
పణ్యఫలత్వంబు - పడయుచుంద్రు

నీ చరిత్రంబను - నిగమంబు పఠియించి
పరమమహత్వంబు - పడయుచుంద్రు ।

తే॥ గీ॥ విప్రబాహుజ విట్ఛూద్ర - వితతియెపుడు ।
జ్ఞాన విక్రమ వితరణ - శ్రద్ధలొప్ప ।
నవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ !
తరణివంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౧౬.

సీ॥ రామాయణంబున - రహిఁగాండ సంఖ్యయు
నేఁడుగాఁబరికింప - నెసఁగుచుండు ।
'రా' రెండు, 'మా' యైదు - 'రామా' యటంచన
నేఁడుగాఁబరికింప - నెసఁగుచుండు ।
నుభయపక్షంబుల - యుద్ధవీరచయంబు
నేఁడుగాఁబరికింప - నెసఁగుచుండు ।
భువిలోన నీవగు - నవతారసంఖ్యయు
నేఁడుగాఁబరికింప - నెసఁగుచుండు ॥

తే॥ గీ॥ యుద్ధదినసంఖ్య యేడుగా - నొప్పుచుండు ।
సరయు గణితశాస్త్రంబు రా - మాయణంబు ।
అవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ !
తరణివంశాబ్ధి సోమ ! కో - దండరామ ॥ ౧౭.

సీ॥ ధర్మంబు లొసఁగూర్చు - ధర్మార్థులకు సదా
భవదీయనామ సం - భావనంబు ।
అర్థంబు లొసఁగూర్చు - నర్థార్థులకు సదా
భవదీయనామ సం - భావనంబు ।
కామంబులొసఁగూర్చుఁ - గామార్థులకుసదా
భవదీయనామ సం - భావనంబు ।

మోక్షంబు లోనగూర్చు - మోక్షార్థులకు సదా
భవదీయనామ సం - భావనంబు ।
తే॥ గీ॥ కామధేనువు, సురమణి, - కల్పకంబు ।
మూఁడుపురుషార్థములె యిచ్చు - ముక్తినిడదు ।
అవనిపలలామ ! శ్రీ ఘటి - కాద్రిధామ !
తరణి వంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౧౮.

సీ॥ పురుషార్థములు నాల్గు - పొసఁగనిచ్చుటఁ గాంచి
వెలవెలఁబోయెను - వేల్పుటావు ।
పురుషార్థములు నాల్గు - పొసఁగనిచ్చుటఁగాంచి
తెలతెలఁబోయెను - దెల్లమ్రాను ।
పురుషార్థములు నాల్గు - పొసఁగనిచ్చుటఁగాంచి
భంగపాటునుఁబొందెఁ - బాలవెల్లి ।
పురుషార్థములు నాల్గు - పొసఁగనిచ్చుటఁగాంచి
కృశియించిపోయెను - రేవెలుంగు ।
తే॥ గీ॥ గాన నీనామమున కీడు - గనఁగరాదు ।
దాన గుణమున నన్యంబుఁ - దలఁపనేల ।
యవనిపలలామ ! శ్రీ ఘటి - కాద్రి ధామ !
తరణి వంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౧౯.

సీ॥ ప్రమథాధిపతి ధను - ర్భంగంబుసేయుట
వానరవర్యుల - స్వవశపఱచుట ।
సింధుజలంబున - సేతువుంగట్టుట
పరదుర్గమపు లంక - పై వెడలుట ।
అమరవైరులఁదును - మాడంగఁగడఁగుట
దశకంఠు వధియించి - యశముగనుట ।

*మృతులైన వనచర - తతి బ్రతికించుట
పౌరులకెల్లఁ గై - వల్యమిచ్చుట ।
తే॥ గీ॥ యెంచనివి నీయమానుష - కృత్యములుగ
నెసఁగుచుండును బ్రఖ్యాతమై - వసుధలోన ।
నవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ !
తరణివంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౨౦.

సీ॥ మా రాముఁడవు నీవు - శ్రీరామచంద్రమ !
ప్రాకటంబుగ సీత - లోకమాత ।
భరతశత్రుఘ్నులు - దరసుదర్శనములు
సౌమిత్రి పన్నగ - చక్రవర్తి ।
హరితనూజాది వా - నరులు దివౌకసుల్
వాయునందనుఁడు మా - వల్లభుండు ।
జాంబవంతుండల - జలజాతగర్భుండు
ఘనమై పుణ్యుఁడు విశ్వ - కర్మ నలుఁడు ।
తే॥ గీ॥ దానవ వినాశనమునకై - ధాత్రిలోన ।
నవతరించిన వాఁడవో - యంబుజాక్ష !
యవనిపలలామ ! శ్రీ ఘటి - కాద్రిధామ !
తరణి వంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౨౧.

సీ॥ నీలమేఘము డాలు - గేలి సేయఁగఁ జాలు
జానువొందిన రుచి - మేనితోడ ।
జలదంబుపైఁ దోఁచు - బలుమించులను నేఁచు
చెలువారు హొంబట్టు - వలువతోడ ।

---

(పాఠా) * హతుఁడైన బ్రాహ్మణ - సుతు బ్రతికించుట

శక్రచాపము మీఱు - సరణిచే దయివాఱు
మేలైనవింటి డా - కేలితోడ।
సరిదర్పదళనంపు - టురు మహామహిమం౯వుఁ
గోలఁ గ్రాలెడు వల - కేలితోడ॥
తే॥ గీ॥ శీలసద్గుణపూత యగా - సీతతోడ।
జెలఁగు నీ సౌరు వర్ణన - సేయఁదరమె।
యవనిపలలామ! శ్రీ ఘటి - కాద్రిధామ!
తరణి వంశాబ్ధి సోమ! కో - దండరామ॥
సీ॥ శ్రీ జానకీ సతీ - చేతః ప్రభవకామ!
యఖిలసేవ్యా నిశా - నాప్తకామ!
కమనీయ సౌజన్య - కల్యాణగుణధామ!
భూషిత మందార - పుష్పదామ!
భీకరభవద కి - ల్బిషసంచయ విరామ!
యనుప మిత త్రిలో - కాభిరామ!
నిజశౌర్య విక్రమ - విజితభార్గవరామ!
పూజిత శుభకర - పుణ్యనామ!
తే॥ గీ॥ జలధరశ్యామ! ప్రత్యర్థి - జన్యభీమ!
విగతపుణ్యాజనస్తోమ! - సుగుణసీమ!
యవనిపలలామ! శ్రీ ఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధి సోమ! కో - దండరామ॥

—: స్రగ్విణీభుజంగప్రయాత ద్విపదగర్భిత సీసము. :—

సీ॥ దనుజారి! మాధవా! - ద్వాదశాత్మప్రభా
భాసమానా! లస - ద్భవ్యరూప!

అతులప్రభావ! రా - జాంచితా! వైరివా
రచ్ఛిదా! శ్రీకర! రఘు కులేశ!
మహిమాత్త భూవరా - మధ్వరీ! పూజ్యభా
స్వద్గుణాఢ్యా! కుశే - శాయితాక్ష
సురవంద్య! ధీవరా - శుద్ధమోదీ శుభా
సత్కృపాబ్ధీ! పాప - సంఘదూర!
తే॥ గీ॥ అంబుధరనిభదేహా! మ - హావిలాస!
కంబుగళ! నినుజోకc గ - రంబు గొల్తు!
నవనిపలలామ! శ్రీఘటి - కాద్రిధామ!
తరణివంశాబ్ధి సోమ! కో - దండరామ॥ ౨౮.

—: పై పద్యమునందలి గర్భ వృత్తములు. :—

గర్భస్రగ్విణీ వృత్తములు.

1. మావరా ద్వాదశా - త్మప్రభా భాసమా
భావరా జాంచితా - వైరి వారచ్ఛిదా
భూవరా మధ్వరీ - పూజ్య భాస్వద్గుణా
ధీవరాశుద్ధమో - దీ శుభా సత్కృపా.

—: గర్భభుజంగ ప్రయాతము. :—

2. వరా ద్వాదశాత్మ ప్ర - భాభాసమానా
వరా జాంచితా వైరి - వారచ్ఛిదా శ్రీ
వరా మధ్వరీ పూజ్య - భాస్వద్గుణాఢ్యా
వరా శుద్ధమోదీ శు - భాసత్కృపాబ్ధీ.

—: గర్భద్విపద. :—

3. అంబుధర నిభదే - హ మహావిలాస
కంబుగళ నిను జో - కcగరంబు గొల్తు.

—: రథబంధ సీసము :—

శ్రీశ బాధితఖల - శీలసంయుత సము
ద్రసమాస గంభీర - బిసరుహాక్ష ।
ఘనగాత్ర స్వజనాప్త - కరుణాపయోనిధి
ధృతిమేరుశిఖరిదే - దీప్యమాన ।
జగపుం దొరలసామి - సర్వత్రిదశవంది
తాంఘ్రినీరజ ప్రీణ - తాంజనేయ ।
భూమిజాకాంత స్వ - భూ సారబలశోభి
మృడశరాసన భంగ - మిత్రసదృశ ।

తే॥ గీ॥ తేజ దశగళాద్యాశర - రాజి దళన
నీతి ధర్మప్రపాలనా - న్వితశ్రీక
ప్రోవు మా మమ్ము విశ్వప్ర - భావధుర్య !
యవనిపలలామ ! శ్రీ ఘటి - కాద్రిధామ !
తరణి వంశాబ్ధిసోమ ! కో - దండరామ ॥ ౨గీ.

సీ॥ దొరకొని భవదీయ - వరమహత్వంబుల
నొక్కటజేరిచి - మక్కువార ।
రచియించు కోదండ - రామ నక్షత్రమా
లిక భక్తిఁజదివి క్రా - లినయతండు ।
సాకల్యముగ నెప్డు - సర్వశుభంబులఁ
గవితాపటుత్వంబు - గాంచుచుండు ।
మిగులనంచీశ్వరా - త్యగణితవైశాఖ
బహుళ పంచమి నాది - వారమునన ॥
కడఁక దొరసామిశర్మ స - త్కవివరుండు ।
విశదముగ సీసపద్యాల - వెలయఁజేసె ।

నవనిపలలామ ! శ్రీఘటి - కాద్రిధామ।
తరణివంశాబ్ధి సోమ ! కో - దండరామ ॥ ౧౬.

సీ॥ రాజగోపాలాంఘ్రి - రాజీవసేవాని
రంతరస్థితమానసాంచితుండ।
కవితాచతుష్టయ ప్రవిమలాష్టావధాన
రమణీయ ఘటనాధు - రంధరుండ।
బాలసరస్వతీ భాసురవిస్రుతా
ఖిలవంద్యబిరుద స - త్కీర్తితుండ।
నిఖిల కవిత్వాపాం - డిత్యాయతాది నా
రాయణశాస్త్రి ప్రి - యాత్మజుండ।
భద్రవెలనాటి వైదిక - వంశజుండ (బ్రాహ్మణుండ)
సరస రావూరి దొరసామి - శర్మకవిని।
నవనిపలలామ ! శ్రీ ఘటి - కాద్రిధామ।
తరణి వంశాబ్ధి సోమ ! కో - దండరామ ॥ ౧౭.

భూ మి జా కాం త స్వ భూ సా గ బ ల శ్లో ఘ మృ డ

శ రా స న భం గ మి త్రి స దృ శ త్తే జ

ద శ క శా ద్యా శ గ రా జి ద శ

వ ని తి ధ ర్మ ప్రి షా ల నా

స్వి త శ్రీ క ప్రో వృ మా

మ మ్రు వి శ్వ ప్రి

భా వ ధు

ర్య

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ధూ | మి | జా | కాం | త | స్వ | ధూ | సా | గ | బ | ల | శ్లో | భే | మృ | డ |
| | శ | రా | స | న | భం | గ | మి | త్రి | స | దృ | శ | క్తే | జ | |
| | | ద | శ | క | ళా | ద్యా | శ | గ | రా | జి | ద | శ | | |
| | | | వ | ని | తి | ధ | గ్మ | ప్రి | షా | ల | నా | | | |
| | | | | స్వి | త | శ్రీ | క | ప్రా | వృ | మా | | | | |
| | | | | | మ | మ్ము | పి | శ్వ | ప్రి | | | | | |
| | | | | | | భా | శ | ధు | | | | | | |
| | | | | | | | ర్ష | | | | | | | |

ఘా | మి | జా | కాం | త | స్వ | ఘా | సా | గ | బ | ల | శో | భి | మృ | డ

శ | రా | స | న | భం | గ | మి | త్రి | స | దృ | శ | తే | జ

ద | శ | క | శ్రా | ద్యా | శ | గ | రా | జి | ద | శ

న | నీ | తి | ధ | ర్మ | ప్రి | పా | ల | నా

స్వీ | త | శ్రీ | క | పౌ | వృ | మా

మ | మ్ము | వి | శ్వ | ప్రి

భా | శ | ధు

రక్ష

ఘా మి జా కాం త స్వ ఘా సా గ బ ల శ్లో ఖ మ్మ డ<br>
శ రా స న భం గ మి త్రి స ద్భ శ త్తే జ<br>
ద శ క శా ద్యా శ గ రా జి ద శ<br>
వ నీ త ధ ర్మ ప్రి పా ల నా<br>
స్వి త శ్రీ క పో్రి వృ మా<br>
శు మ్ము వి శ్వ ప్రి<br>
భా శ ధు<br>
రక్ష

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఘా | మి | జా | కాం | త | స్వ | ఘా | సా | గ | బ | ల | శ్లో | ఛే | మృ | డ |
| | శ | రా | స | న | భం | గ | మి | త్రి | స | దృ | శ | క్షే | జ | |
| | | ద | శ | గ | శా | ద్యా | శ | గ | రా | జి | ద | శ | | |
| | | | వ | నీ | తి | ధ | ర్మ | ప్రి | పా | ల | నా | | | |
| | | | | స్వీ | త | శ్రీ | క | ప్రో | వృ | మా | | | | |
| | | | | | మ | మ్ము | వి | శ్వ | ప్రి | | | | | |
| | | | | | | భా | వ | ధు | | | | | | |
| | | | | | | | ర్గ | | | | | | | |